తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
28 జనవరి 2026
Follow :



# మేము సైతం యువత కోసం

- పేదరికంలో పుట్టడం తప్పు కాదు కానీ పేదవాడిగానే మరణించడం తప్పు
- తల్లిదండ్రులు,గురువులు చూపే మార్గంలో విద్యార్థులు నడవాలి
- రాకంచెర్ల సర్పంచ్ కమలి భాయ్ పెంటన్న

**కొడంగల్, జనవరి 27(జనం సాక్షి) :** అంగడి రాయిచూరు యూత్ అసోసియేషన్, గ్రామ ప్రజల సహకారంతో అంగడి రాయిచూరు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మోటివేషన్ క్లాస్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూవుల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలు ,విద్యార్థులు ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు సామాజిక, నైతిక అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ సేవక్ కుమార్ మాట్లాడుతూ మానవ రూపంలో ఈభూలోకం లో అడుగుపెట్టబానికి ముందు తల్లి గర్భంలో కణమైనది మొదలు కొని ఎన్నో ఒడిదుడుకులు జయించింది ఈ మానవ జీవితం అన్నారు.అమ్మా నాన్నలు లేకపోతే మనుషులుగా మనం ఈ భూలోకములో ఉండలేమనీ, అటువంటి తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత బిడ్డలుగా మనందరిపై ఉందన్నారు. యుక్త వయసు రాగానే,జీవితం, ఉద్యోగం, పెళ్ళాం, పిల్లలు అనుకుంటు అసలు జన్మనిచ్చి, పెంచి పెద్దచేసిన వారిని వదిలేస్తున్న చాలామందికి ఇది సరికాదన్నారు.పరీక్షల్లో ఫెయిల్ అయ్యామని, ప్రేమలో విఫలమయ్యామని, అనుకున్నది సాధించలేమ నీ చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటు, అమ్మనాన్నలకు గర్భశోకం మిగులుస్తున్నారనీ ఇది మానుకోవాలని అన్నారు. అమ్మనాన్నలే అసలైన హీరోలని, వారే నిజమైన దైవాలనీ, వారిని పూజించి, గౌరవించాలన్నారు. ఒకసారి తప్పిపోతే మళ్ళీ ప్రయత్నం చేయాలి, లక్ష్యం చేరుకునేదాకా ప్రయత్నం చేయాలి కానీ మధ్యలో ఆపేసి కృంగిపోవడం సరికాదన్నారు.గమ్యం చేరుకొనుటలో ఎన్ని ఆటంకాలు ఎదురైన, ఎవరెన్ని ఇబ్బందులు పెట్టిన దారితప్పకుండా, లక్ష్యం దిశగా ప్రయత్నం చేయాలన్నారు.ఎన్నో ఆశలతో మనల్ని కని, మనపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి కలల్ని సాకారం చేసి ఆనందాన్ని పంచుతూ, అందరితో కలిసి జీవిస్తూ ఆరోగ్యంగా జీవించాలన్నారు.తనకు తానే సాటిగా, నీకు నువ్వే సైన్యం గా ఎదగాలన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే నైతిక, సామాజిక, నాయకత్వ లక్షణాలు నేర్చుకోవాలనీ, ఎక్కడ అవకతవకలు, అన్యాలు జరిగినా ప్రశ్నించాలనీ, సూచించారు.ధూమపానం, మధ్యపానం వంటి వ్యసనాలకు అలవాటు పడితే జీవితం అధోగతి పాలవుతుందనీ, గురువులు చెప్పే జీవిత పాఠాలను ఆకలింపు చేసుకుని వారు చూపే దారిలో నడవాలన్నారు.ఆదర్శ వంతమైన జీవితాన్ని గడపాలన్నారు. అనంతరం కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై సత్య నారాయణ , రాకంచెర్ల సర్పంచ్ కమలి బాయ్ పెంటన్న అంగడి సర్పంచ్ సౌభాగ్య లక్ష్మి నాగప్ప మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అంగడి రాయిచూరు యూత్ అసోసియేషన్ గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే
# ఆరోగ్య భాగ్యం

**మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ నాగిరెడ్డి గూడా సర్పంచ్ పద్మ సంజీవరెడ్డి.**
**నాగిరెడ్డి గూడా లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన**



**మొయినాబాద్ జనవరి 27 (జనం సాక్షి) :**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అన్ని విధాలుగా ప్రజలు ఆరోగ్యం గా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యము గా గుర్తించుకొని ప్రజలు పరిశుభ్రతను పాటించాలని మొయినాబాద్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ కీసరి పద్మ సంజీవరెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు పంచాయతీలో కలిసి గ్రామంలో పరిసరాలపై పర్యటించారు ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం కు సమావేశం నిర్వహిం చి పద్మ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు చెత్తాచెదారం వేయకుండా ప్రజలు చూసుకోవాలని తెలిపారు అలా వేయడం వల్ల దోమలు ఈగలు అధికమై రోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు కాలి స్థలాలలో పిచ్చి మొక్కలు మొలగకుండా వెంటనే తొలగించేందుకు కృషి చేసుకోవాలన్నారు రోడ్లపై చెత్త వేయకుండా తడి పొడి చెత్త డబ్బాలలో చెత్తను వేసి చెత్త బండి వచ్చినప్పుడు బండిలో వేయాలని పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో మురుగు చెత్తను రోడ్డు పక్కల వేయడం వల్ల అధికమైన దుర్వాసన వస్తుందని పేర్కొన్నారు గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైపోయిందని ఈ కుక్కలు ఎటు నుంచి వస్తున్నాయి అని దానిపై దృష్టి సాధించాలని పేర్కొన్నారు వందలాది కుక్కలు గ్రామంలో ఉండడం మూలాన చిన్న పిల్లలు పెద్దలు ఇండ్లలో నుంచి బయటికి రావడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఈ దృష్టిని అధికారులు గమనించి కుక్కలను తొలగించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు సర్పంచ్ గా గెలిపించినందుకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకునేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం అందరం కలిసి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుందామని సూచించారు ఇప్పటికే రెండు నెలలు సర్పంచి గెలవడం జరిగిందని గ్రామంలో ప్రజలకు ముఖ్యంగా ఈ ఎండాకాలంలో తాగునీటి సమస్య రాకుండా చూస్తూ పరిష్కరించుకుందామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదయ్య ఉపసర్పంచ్ ఎర్ర జైపాల్ వార్డు సభ్యులు పాల్గొన్నారు..



# గ్రామానికి విరాళంగా వైకుంఠ రథం

**మొయినాబాద్, జనవరి 27, జనంసాక్షి: :** గణతంత్ర దినోత్సవం రోజున ఉషోదయ యూత్ అసోసియేషన్ తరపున శ్రీరామ్ నగర్ గ్రామానికి వైకుంఠ రథం అంకితం చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, ప్రస్తుత పాలకవర్గం మరియు మాజీ పాలకులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు మరియు శ్రేయోభిలాషులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఉషోదయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దొడ్డి శ్రీశైలం, వైస్ ప్రెసిడెంట్ కర్ణం శశిధర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్త రవీంద ర్, అత్తపురం శ్రీపాల్ రెడ్డి, గుర్రాల మల్లా రెడ్డి, కమ్మరి శ్రీకాంత్ చారి, అత్తపురం ప్రభాకర్ రెడ్డి, మన్నె విజయ భాస్కర్ రెడ్డి, తమ్మలి రాఘవులు, చేవెళ్ళ రాజు రెడ్డి, ఏపి. చారి, దొడ్డి మోహన్ కుమార్, మాజీ సర్పంచ్చ ప్రభాకర్రెడ్డి రమాకాంత్ రెడ్డి, అత్తపురం మల్లా రెడ్డి, ఇంద్ర పాటి పాండు, యాలల మధుసూదన్ రెడ్డి, మగ్రి రఘునాథ్ రెడ్డి, మంగళారం యాది రెడ్డి.



# బిజెపి బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

కుత్బుల్లాపూర్ జనవరి 27 (జనం సాక్షి)
భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ శేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ కు చెందిన యువకులు బిజెపి నాయకులు నరసింహ ఆధ్వర్యంలో శేఖర్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నిక ఏదైనా బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం సుస్థిరంగా, శాంతిభద్రతలతో ఉన్నదని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సురేష్ రెడ్డి, ప్రమోద్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**మర్పల్లి జనవరి 27 (జనంసాక్షి):** నేడు మండల కేంద్రంలో (బుధవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మహిళ సమాఖ్య అధికారులు తెలిపారు. మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాంగణంలో ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. శంకర ఐ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో, డిఆర్డిఏ / ఎస్ఈఆర్పి - డిఎంహెచ్ఓ సంయుక్త సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత కళ్లద్దా లు, తదుపరి చికిత్సపై వైద్యుల సలహాలు అందించనున్నట్లు తెలిపారు., పరిసర ప్రాంతాల ప్రజాప్రతినిధులు, మహిళలు, వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ముఖ్యంగా పేద ప్రజలకు ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో గ్రామ ప్రజలందరూ సహకరించాలని, కంటి వైద్యం అవసరమైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, జనవరి 27 (జనంసాక్షి) :** మండల పరిధిలోని దేవుని గుడి తండా గ్రామపంచాయతీకి చెందిన కేతావత్ కోట్యా మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వి. సుజాత హనుమంతు నాయక్ , ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి రమేష్ , వార్డు సభ్యులు శీను, లక్ష్మీ దశరద్, దేవి దాసు, రుక్మణ్ , బుజ్జి జయరాం, శంకర్,అంజమ్మ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మానస హిల్స్‌లో
# సమ్మక్క - సారలమ్మ జాతర



**రాజేంద్రనగర్,జనవరి 27(జనంసాక్షి):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మానస హిల్స్, ఏవీఎస్ రెడ్డి కాలనీ సమీపంలో సమ్మక్క--సారలమ్మ జాతరను ఈనెల 28, 29 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు నీరుడు రాములు ముదిరాజ్ తెలిపారు. గత 20 సంవత్సరాలుగా ఈ జాతరను ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. అమ్మవార్లను కొలిచిన కొంగుబంగారంగా దీవెనలు ఇస్తుందని ఇందుకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయడమే నిదర్శనమని ఆయన అన్నారు. జనవరి 28న మాఘ శుద్ధ దశమి, 29న మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి కుంకుమ భరణి సమర్పించి, అనంతరం అన్నప్రసాదం వితరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ పూజారి నీరుడు చంద్రకుమార్ తెలిపారు.

# ఉప్పంపల్లిలో పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ పూజలు

**రాజేంద్రనగర్,జనవరి 27 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ ఉప్పంపల్లి జనచైతన్య కాలనీ ఫేజ్-1 మహాలక్ష్మి రెసిడెన్స్ సమీపంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహి ంచబడింది. ఈ సందర్భంగా రెండు రోజుల పాటు ధర్మకర్తల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మంగళ వారం తెల్లవారుజామున అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్దమ్మ తల్లి భక్తుల కోరికలు నెరవేర్చుతుందనే విశ్వాసాన్ని భక్తులు వ్యక్తం చేశారు. ప్రతి శనివారం దేవాలయ ప్రాంగణంలో అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో దేవాలయ ధర్మకర్తలు తుంగ రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సుమన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రా రెడ్డి, సికిందర్ రెడ్డితో పాటు మహాలక్ష్మి రెసిడెన్స్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# తాను చదివిన బడి నిర్మాణానికి శ్రీకారం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ సహకారం
- చదువుకున్న బడి రుణం తీర్చుకున్న ఎమ్మెల్యే
- నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



**నందిగామ జనవరి 27(జనంసాక్షి):** చదువు ద్వారనే ప్రపంచాన్ని జయిం చవచ్చన్న దృఢ సంకల్పంతో తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న చదువులమ్మ.. సరస్వతీ ఒడిలో విద్యాసుగందాలను వెదజల్లేందుకు సుమారు రూ.2 కోట్ల పైచిలుకు నిధులు మంజూరు చేయించి హైస్కూల్ నిర్మాణ భవనానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చరిత్రలో మిగిలిపోనున్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ స్లాబ్ పనులకు సర్పంచ్ కొమ్ము కృష్ణ ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల నిర్మాణం నాణ్యత ప్రమాణాలకు ప్రాధాన్యతనిచ్చి అన్ని హంగులతో.. కార్పొరేట్ స్థాయి తీసిపోని రీతిలో నిర్మిస్తున్న ప్రగతికి కేరాఫ్ అడ్రస్ , ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ గారికి నందిగామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపు తున్నారు.. ఈ పూజల్లో ఏఎంసి డైరెక్టర్ సి నర్సింలు, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు, నాయకులు బి జంగయ్య గౌడ్ , అగ్గి జంగయ్య గౌడ్ , రాఘవేందర్ చారి ,వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, అగ్గి మమత సూరి, శివగళ్ల ప్రవీణ్, చించేటి లత శివ, శివగళ్ల సురేష్, బొమ్మగల నర్సింలు, టైలర్ కృష్ణ, కిట్టు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు,

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## బాలాజీ నగర్ ఏఈ సాంబ శివరావు

**జవహర్ నగర్ జనవరి 27 (జనంసాక్షి):** లైన్స్ వింగ్, సబ్-స్టేషన్ వార్షిక నిర్వహణ కారణంగా బుధవారం 33 కెవి బాలాజీ నగర్ సబ్ స్టేషన్ మొత్తం షట్ డౌన్ అయితుందని బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఫీడర్లు లక్ష్మీ నర్సింహ ఫీడర్, ఆనంద్ నగర్ ఫీడర్, సాయిబాబా ఫీడర్, మహంకాళి ఫీడర్, డెంటల్ కాలేజీ ఫీడర్ల, లలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 02 గంటల వరకు (4 గంటలు) చెన్నాపూర్, లక్ష్మీ నర్సింహ కాలనీ, శివ నగర్, ఆదర్శ్ నగర్, వికలాంగుల కాలనీ, సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్‌లు, రేణుకా నగర్, ముత్తుస్వామి కాలనీ, బీరప్ప గడ్డ, బగత్ సింగ్ కాలనీ, గబ్బిలాలపేట్, శాంతి నగర్, రాజీవ్ నగర్, సిపీఐ కాలనీ, జ్యోతి కాలనీ, లెవిస్ ఎన్‌క్లేవ్, వికేఎన్‌క్లేవ్, ఎక్స్ సర్వీస్ మ్యాన్ కాలనీ, అయ్యప్ప కాలనీ, సిటిజన్ కాలనీ, ఆనంద్ నగర్, సాయిబాబా టెంపుల్ కామన్ రోడ్, రేణుకా నగర్, వెంకటేశ్వర కాలనీ, ముత్తుస్వామి కాలనీ, బాలాజీ నగర్ ప్రధాన రహదారి మొదలగు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నర్సరీ పరిశీలన



**కేశంపేట, జనవరి 27 (జనంసాక్షి):** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో నర్సరీని ఎంపీడీవో రవి చంద్ర కుమార్ రెడ్డితో కలిసి గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. నర్సరీలో మొ క్కల పెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీఓ కిష్టయ్య, పంచాయితీ కార్యదర్శి అవినాష్ గౌడ్, ఉప సర్పంచ్ రవి నాయక్, వార్డు సభ్యులు పోగుల నర్సింలు, పోగుల నరేష్, లచ్చి రామ్ నాయక్ కావాలి వసంత, చాపల కృష్ణమ్మ, కందేన సంతో ష, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య, గ్రామస్తులు కల్వకోలు నిరంజన్, కుమ్మరి శేఖర్, బుచ్చిరెడ్డి జంగయ్య , అంజమ్మ , మాసమ్మ పాల్గొన్నారు.

# వనదేవతల ఆశీస్సులు అందరిపై ఉండాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- వన దేవతల సేవలో తరలించిన వీర్లపల్లి
- తులాభారంలో బెల్లం (బంగారం) సమర్పణ



**నందిగామ జనవరి 27 (జనంసాక్షి):** అడవి బిడ్డల ఆరాధ్య దైవం.. నమ్మి కొలిచే భక్తుల కొంగు బంగారమై. అశేష జనావళి చేత విశేషంగా పూజలు అందుకుంటున్న మానవ వనదేవతలు సమ్మక్క సారలక్కలకు మంగళవారం షాద్ సార్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తన అక్క మంత్రి సీతక్కగారి కోరిక మేరకు వనదేవతల జాతర మేడారంకు వెళ్లిన ఆయన తన బరువుతో సమానమైన 76 కేజీల బరువున్న బెల్లం తులాభారంతో మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే గారి వెంట నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ , లింగారెడ్డిగూడెం అశోక్, సీతారాం, నాని, తుపాకుల శేఖర్, నవీన్, అంజి యాదవ్, దర్శన్, రానా ప్రతాప్, మహేందర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**వెల్లడించిన దేవాలయ అధికారులు.**



**కుత్బుల్లాపూర్ జనవరి 27 (జనంసాక్షి):** జగద్గిరిగుట్ట కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు(దేవాదాయ, ధర్మాదాయ శాఖ)ఈ నెల 22 నుండి 24 వరకు మూడు రోజులపాటు జరిగిన వేడుకలు ముగిసాయి. మంగళవారం ఆలయ ప్రధాన మంటపంలో పర్యవేక్షణాధికారి అంజయ్య,ఈఓ.జె. కృష్ణమాచార్యులు, ఆధ్వర్యంలో చైర్మన్ నరేందర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, కే.బుచ్చిరెడ్డి,ఆర్.వేణుగౌడ్,కే. రవీందర్,సునీత,అర్చకులు మాడభూషిని విజయకుమార్ చార్యులు, శేషాచార్యులు,జగద్గిరిగుట్ట పోలీసుల,వేద పాఠశాల విద్యార్థుల,పలువురు సిబ్బంది,భక్తులు మధ్య హుండీ ఆదాయాన్ని లెక్కించారు.తై బజార్ ఆదాయం రూ.2 95,800,శ్రీ స్వామి వారి కట్నాలు. రూ.31 1,568,హుండీ ఆదాయం రూ.1,76,084,ఇతరత్రా ఆదాయం రూ.3,00, 335 మొత్తం రూ.10,83,787 వివిధ పద్దులపై ఆదాయం వచ్చిందని ఇందులో భాగంగా రూ.6,98,850 పలు పద్దులపై ఖర్చు చేసినట్లు ఈవో లిఖిత పూర్వకంగా వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో వచ్చిన ఆదాయాన్ని బ్యాంకులో జమ చేశామని ఆయన తెలిపారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో రూ. 10,02,829 రాగ ఈ సంవత్సరం రూ.80,958 నగదు అధికంగా వచ్చిందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**యాచారం ఎంపీడీవో రాధారాణి**



**యాచారం, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఆయా దశలు పూర్తయిన లబ్ధిదారులకు ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రాధారాణి అన్నారు. మేడిపల్లి నక్కర్తలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, నర్సరీని ఎంపీడీవో పరిశీలించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమా ణాలు పాటించేలా చూడాలన్నారు. మొదటి విడతలో ఇళ్లు పూర్తయితే రెండో దశలో మిగతావారికి ఇళ్లు మంజూరవుతాయన్నారు. మొక్కల పెంపకం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, హౌసింగ్ ఏ ఈ, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో పట్లోళ్ళ కుటుంబ పక్కా ప్రణాళిక

- బార్యభర్తలు ఎన్నికల్లో పోటీకి సిద్ధం
- పట్టణ ప్రజలనోట పట్లోళ్ళ కుటుంబం మాట
- బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పట్లోళ్ల నర్సింలు
- సతీమణి దీపనర్సింహులు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీకి సిద్ధం



**తాండూరు జనవరి 27(జనంసాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్లోళ్ళ కుటుంబ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రతివిషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. మున్సిపల్ ఎన్నిక ల్లో గెలుపె లక్ష్యంగా పయనిస్తున్నారు. తాండూర్ పట్టణం సాయిపూర్ కు చెందిన పట్లోళ్ళ నర్సింలు బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యక్రమాన్ని తన భుజస్కంధాలపై మోస్తూ విజయ తీరాల వైపు తీసుకెళ్లారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పీఠంపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ పీఠం కైవసం చేసుకునేందు కు విస్తృతంగా కృషి చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం బీసీ జనరల్ కావడంతో బిఆర్ఎస్ పార్టీ తరఫున చైర్మన్ పదవికి పట్లోళ్ల నర్సింలు పేరుని ఖరారు చేశారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలలో చైర్మన్ అభ్యర్థులు ఎవరు అనేది ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**ఎన్నికల్లో ఎనాడు కుడా ఓటమి ఎరగని పట్లోళ్ళ కుటుంబం....**

ఎన్నికల్లో ఎనాడు కుడా ఓటమి ఎరగని పట్లోళ్ల కుటుంబం, మూడు పర్యాయాలుగా మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపు సాధించారు. నాలుగోసారి పురపోరు ఎన్నికలకు భార్యాభర్తలు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే 2009 నుంచి మూడు పర్యాయాలు ఓకే కుటుంబం నుంచి కౌన్సిలర్ గెలుపు సాధించారు. 2009లో మొదటిసారి పట్టణంలోని సాయిపూర్ 9 వ వార్డు నుంచి పోటీ చేసిన పట్లోళ్ల నర్సింలు ప్రత్యర్థి అభ్యర్థులపై గెలుపు సాధించారు. 2014లో రెండవసారి కూడా అదే వార్డ్ నుంచి పోటీ చేసిన నర్సింలు సతీమణి సావిత్రమ్మ రెండవసారి గెలుపు సాధించారు. 2019లో మూడవసారి ఎన్నికల పోరులో అదే వార్డ్ నుంచి దీపా నర్సింలు గెలుపు సాధించి మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఎన్నికయ్యారు. గడిచిన మున్సిపల్ ఎన్నికలలో దీప నర్సింలును చైర్మన్ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అప్పట్లో ఎంతో ప్రయత్నం చేసినప్పటికీ రాజకీయ కారణాల వల్ల సాధ్యం కాలేకపో యింది. ఈసారి మున్సిపల్ పీఠం బీసీ జనరల్ కు రిజర్వు కావడంతో భార్యాభర్తలిద్దరూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యా రు. సాయిపూర్ తొమ్మిదో వార్డు నుంచి దీప నర్సింలు పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా సాయిపూర్‌లోని పదోవార్డ్ నుంచి పట్లో ళ్ల నర్సింలు పోటీకి సిద్ధమయ్యారు. పట్లోళ్ల దంపతులిద్ద రూ ఒకేసారి ఎన్నికల బరిలో నిలవడం ఇప్పుడు తాండూరు అంతటా హాట్ టాపిక్‌గా మారింది. అటు నర్సింలు చైర్మన్ అభ్యర్థిగా, ఇటు దీపా నర్సింలు సిట్టింగ్ వార్డు నుండి పోటీ చేస్తుండటంతో.. ఈసారి చైర్మన్ పీఠం పట్లోళ్ల కుటుంబానికేనా?" అనే చర్చ జోరుగా సాగుతోంది.

**ఒకే కుటుంబం నుండి ఇద్దరు రాజకీయ అనుభవం ఉన్ననాయకులు**

ఒకే కుటుంబం నుండి ఇద్దరు సీనియర్ నాయకులు రంగంలో ఉండటం, పైగా పాత అనుభవాలు, ప్రజాబలం తోడవ్వడంతో ప్రత్య ర్థుల్లో అప్పుడే ఆందోళన మొదలైంది. తాండూరు మున్సిపాలిటీలో పట్లోళ్ల నర్సింలు గెలుపు దాదాపు ఖాయమనే ప్రచారం స్థానిక రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు కోసం వేచి చూద్దాం.



# దంతాలు పరిశుభ్రంగా ఉంటేనే చిరునవ్వు సాద్యం

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప

**తాండూరు జనవరి 27(జనంసాక్షి) :** మానవ శరీరంలో ప్రత్యేకంగా అందాన్ని ఇచ్చేవి దంతాలు మాత్రమే. దంతాలు పరిశుభ్రంగా ఉంటేనే చిరునవ్వు సాధ్యమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప పేర్కొన్నారు.వికారాబాద్ శ్రీ సాయి దంత వైద్య కళాశాల సహకారంతో తాండూరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలోఉచిత దంత వైద్య శిభిరం పట్టణంలోని శివ మ్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా 135 విద్యార్థులు, డాక్టర్స్ బృందం 14, లయన్స్ క్లబ్ సభ్యులు 13, మొత్తం 162 మంది ఉచిత దంత వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూర్ లయ న్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్.శరణు బసప్ప మాట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. దంతాలు సురక్షితంగా ఉంటేనే చిరునవ్వు సాధ్యమన్నారు. దంతాలు బాగుంటేనే మనం ఆహా రాన్ని నమిలి తినగలుగుతామని తెలిపారు. దంతాల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే, అది చిగుళ్ల వ్యాధులు, దంతక్షయం, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. రోజూ రెండు పూటలా బ్రష్ చేయడం, తీపి పదార్థాలు తక్కువగా తినడం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి డెంటల్ చెకప్ చేయించుకోవడం అవస రమని అన్నారు. దంతాలు శుభ్రంగా ఉంటేనే, మన చిరునవ్వు అందంగా ఉంటుందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప పెళ్లి రోజు సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ గూలి రాణి, లయన్స్ క్లబ్ కార్యదర్శి, స్కూల్ చైర్మన్ శివకుమార్, సభ్యులు రమేష్ చంద్ర పండిట్, గౌరీ శంకర్, సల్ల దామోదర్, ఓం ప్రకాష్ సోమని, ఆర్ డి సోని. వై. గోపాల్ కృష్ణ, కల్వ రవిశంకర్, బోజి రెడ్డి, ఏల్ సంగప్పు, వై. బసప్ప, కే. చంద్ర శేఖర్, కే. జయంత్, సాయి డెంటల్ కళాశాల పి ఆర్ ఓ రవీందర్ గౌడ్, డా. సంజయ్ వివేక్, డా. మనీషా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# నిజాలను నిర్భయంగా రాస్తున్న జనంసాక్షి పత్రిక

- బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్
- జనంసాక్షి 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

**మొయినాబాద్,జనవరి27, జనంసాక్షి:** నిజాలను నిర్భయంగా రాస్తూ.. ప్రజాదరణ పొందిన పత్రిక జనంసాక్షి దిన పత్రికని బాకారం గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మొయి నాబాద్ మండల పరిధిలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ సర్పంచ్, ఎల్గని వెంకటేష్ గౌడ్, ఉపసర్పంచ్, సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కలిసి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జనంసాక్షి 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా రాస్తూ.. ప్రజల ఆదరణ పొందిన పత్రిక జనంసాక్షి దిన పత్రికని అన్నారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తెస్తూ.. వాస్తవాల ను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ.. నిజాలను నిర్భయంగా చూపిస్తోందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంత నాగేశ్వర్ రెడ్డి, నాయకులు కొండకళ్ల శ్రీకాంత్, జనంసాక్షి మొయినాబాద్ రిపోర్టర్ రమేష్ చారి, గ్రామస్తుల, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి: కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ జనవరి 27 (జనంసాక్షి) : అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు పాలుపంచుకో వాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ ఏ బ్లాక్ (దేవమ్మ బస్తీ) లో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కార్పొరేటర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. బస్తీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, నూతన కమిటీ అధ్యక్షులు బసవేశ్వర్, ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, రాంప్రసాద్, శ్రీను, శ్యాం కుమార్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుబ్బాడిపత్తేపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మన లక్ష్యం

- జనం సాక్షి 2026 క్యాలెండర్నును ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ మేకల సామెల్

**నవాబుపేట్ జనవరి 27( జనం సాక్షి) :** గ్రామంలోని సమస్యలన్నీ ఎక్కడపడితే అక్కడే నిండిపోయా యి. ఆ సమస్యలన్నీ అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సర్పంచి గా బాధ్యతలు నిర్వహించిన సందర్భంగా గ్రామంలోని సమస్యలన్నీ తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాన్ని చేస్తానని సర్పంచ్ మేకల సామెల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళ వారం గ్రామసభను ఏర్పాటుచేసి సమావేశంలో గ్రామంలోని ఉన్న సమస్యలను తీర్మానం చేసి వాటిని పూర్తి చేయాలని గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు 8.వార్డు లో ఎలాంటి సమస్యలున్న తనవద్దకు వచ్చి సమస్యలను వివరించాలని సర్పంచ్ సామెల్ తెలిపారు. జనం సాక్షి 2026క్యాలెండరూ గ్రామం పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ సామ్యూల్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో డ్వాక్రా మహిళా సంగం భవనం మంజూరు అయినది 20 లక్షలు రెండు మూడు రోజులలో డ్వాక్రా భవనం పనులు చేస్తామని ఆయన అన్నారు. సిసి రోడ్లు మొట్టమొదటిగా ఎస్సీ కాలనీ మూడవ వార్డులో ప్రారంభిస్తామన్నారు, గ్రామంలోని పూర్తిగా అండర్ డ్రైనేజీ ని పూర్తి చేస్తామన్నారు.గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామసభ లో తీర్మానం చేసి పంచాయతీ కార్యవర్గ సభ్యులతో సమస్యలను వివరించి తీరుస్తామని ఆయన అన్నారు. ముందుగా మూడవ వార్డులో అండర్



డ్రైనేజీ, సి సి రోడ్డు ను పూర్తి చేస్తామన్నారు. గ్రామంలో గత పది సంవత్సరాల నుండి ఎక్కడి సమస్యలు అక్కడే కుప్పలు కుప్పలుగా అయ్యి నిలిచిపోయాయి వాటిని వెంటనే ఐదు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ఆయన అన్నారు పర్యటించి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయా వాటిని పలకరించాలని ఆయన అన్నారు. గ్రామసభ సభ అధ్యక్షులు పంచాయతీ కార్యదర్శి పాండు మాట్లాడుతూ గ్రామంలోని ఇందిరమ్మ పథకం కింద 44 ఇండ్లు మంజూరు అవినాయి అందులో 22 ఏంటి నిర్మాణాలు సాగుతున్నాయి..మిగతా 24 ఇల్లు మంజూరైన వారు కట్టడం లేదని ఆయన అన్నారు. గ్రామ సభలో వచ్చినటువంటి సమస్యలు వెంటనే నెరవేరుస్తామని సర్పంచి పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలన్నీ తీర్చిదిద్ది ఆదర్శ గ్రామాంగా చేద్దామని ఆయన అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేయాలని పంచాయతీ కార్యదర్శి పాండు తెలిపారు. గ్రామంలోని ఒంటరి మహిళ, వికలాంగులకు వితంతులకు ఆరు నెలలో పింఛన్లు వచ్చే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని సర్పంచి అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు విధి దీపాలు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామన్నారు. గత ఐదు స్మశాన వాటికను పూర్తి చేయని సందర్భంగా మనం పంచాయతీ నుండి పూర్తి చేద్దామని తీర్మానం చేశారు. గ్రామంలో ఇంట్ర టాక్స్ లు 90 శాతం ఉన్నవి అందులో ఇప్పటివరకు 40 శాతం పూర్తి చేశారు మిగిలిన 45 శాతం పూర్తిచేయాలని గ్రామం పంచాయతీ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఇంటి టాక్స్ లు పూర్తిగా చేసినట్లయితే గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి పదంలో నడిపిస్తామని సర్పంచి సామెల్ పేర్కొన్నారు. ఇందిరమ్మ పథకంలో గ్రామంలో 22 ఇండ్లు మంజూరైనవి అందులో 4 ఇండ్లు పనులు మాత్రమే సాగుతున్నాయని పంచాయతీ కార్యదర్శి పాండు తెలిపారు. మిగిలిన 18 ఇంటి పనులను స్టార్ట్ చేయలేరని వాటిని పనులు పూర్తి చేయాలని సామెల్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అక్బర్ పంచాయతీ కార్యదర్శి పాండు, పంచాయతీ వార్డు సభ్యులు శ్రీలత, జగదీష్, అక్బర్, వరలక్ష్మి, నిర్మల,పర్వీన్ బేగం, రామచంద్రయ్య,శ్రీలత, గ్రామ సీనియర్ నాయకుడు మహమ్మద్ యూసుఫ్, మల్లేశం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్. గ్రామ పెద్దలు గ్రామ యువజన సంఘాల నాయకులు అమ్మలు, అక్కలు గ్రామ సభలో పాల్గొన్నారు.